వాయిస్ టుడే బిగ్ బ్రేకింగ్

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ముందు నిప్పంటించుకున్న యువకుడు



జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో మధ్యాహ్నం జరిగిన ఘటనకు సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భార్యాభర్తల పంచాయతీ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఓ యువకుడు అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని పట్టించుకున్నాడు. అతన్ని అడ్డుకుబోయిన పోలీసులకు నిప్పంటుకుని తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో స్పందించిన తోటి సిబ్బంది హుటాహుటీన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకలతండాకు చెందిన లాకవత్ శీను, అతని భార్య రాధిక మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. భర్త వేధింపులు భరించలేక రాధిక పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో శ్రీనును పోలీసులు పాలకుర్తి పోలీస్ స్టేషన్ పిలిపించారు. భార్యాభర్తలిద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా శ్రీను తన వాహనంలోని పెట్రోలు తీసి తన ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. వెంటనే అప్రమత్తమై కాపాడబోయిన ఎస్సై సాయి ప్రసన్న కుమార్, కానిస్టేబుల్ రవీందర్‌కు ఆ మంటలు అంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన శ్రీనుతో పాటు ఇద్దరు పోలీస్ సిబ్బందిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పాలకుర్తి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీను ను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## విషపూరితమైన కోనోకార్పస్ చెట్లను తొలగించాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 18 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలకు హాని కలిగించే విషపూరితమైన కోనోకార్పస్ చెట్లను తొలగించాలని బెల్లంపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పూర్ణచందర్ కు యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ జీవన్ జోయల్ ఆదేశాల మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కోనోకార్పస్ అనే విషపూరితమైన చెట్ల వలన ప్రజలకే కాకుండా జంతువులకు కూడా హాని కలుగుతుందన్నారు. ఈ చెట్లు వాతావరణాన్ని కలుషితం చేయడంతో పాటు వాతావరణ మార్పులకు కూడా కారణం అవుతున్నాయని పలు రాష్ట్రాలు, దేశాలు కూడా ఈ చెట్లను నిషేధించారన్నారు. కావున ఇలాంటి హానికరమైన చెట్లను తొలగించి ప్రజలను, పశుపక్షాదులను కాపాడాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ పటేల్ సుధాకర్, నియోజకవర్గ కన్వీనర్ బి సాగర్ వర్మ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరిబాబు, జిల్లా మహిళా కన్వీనర్ ప్రియదర్శిని, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటేష్, నరేష్, మడావి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

## శ్రావణ్ గ్రాండ్ హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 18 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రావణ్ గ్రాండ్ హోటల్ ను శుక్రవారం బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండేలాగా హోటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారి స్వామి, వార్డ్ కౌన్సిలర్ కొమ్ము సురేష్, గొల్లపల్లి ఎంపిటిసి బొమ్మన హరీష్ గౌడ్, దుర్గం గోపాల్, హోటల్ యజమాని శ్రావణ్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాయల్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

వాయిస్ టుడే అక్టోబర్ 18( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) గజ్వేల్ నియోజకవర్గం లోని గణేష్ పల్లి గ్రామంలో రామిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం రాయల్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తరకం పత్తి విత్తనం సాగు చేయడం, పత్తి సాగులో మెలుకువలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల్ సీడ్స్ మాట్లాడుతూ రాయల్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన నిర్వహించడం జరిగిందని హైబ్రిడ్ పత్తి రకం కొత్తరకం పత్తి విత్తనం మెలకువలు తెలియజేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ సీడ్స్ యాజమాన్యం డైరెక్టర్ శ్రావణ్ భీంరెడ్డి రెడ్డి లింగం గౌడ్, కంపెనీ ప్రతినిధులు ఏవీ నారాయణ , వెంకట్ , నర్సింలు, మరియు రాయల్ సీడ్స్ డీలర్స్ బల్లి శ్రీనివాస్, నగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు




# ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

### కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయాలి



సూర్యాపేట, అక్టోబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి.) ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి , దుగ్గి బ్రహ్మం విమర్శించారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణ శాఖ మహాసభలు భాగంగా సిపిఎం మూడో శాఖ నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా దుగ్గి .అన్నపూర్ణ వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి , దుగ్గి బ్రహ్మ ,మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు పులిచింతల లక్ష్మమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 3వ శాఖ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు రేపాకుల మురళి ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, మహేష్ కస్తాల అమరవీరులకుఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం నూతనంగా సిపిఎం మూడో శాఖ కార్యదర్శిగా దుగ్గి వేణు, సహాయ కార్యదర్శిగా మీసాల వీరబాబులు ఏకగ్రీవంగాఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టపు సైదులు సిఐటి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సేలం శ్రీను మండల కార్యదర్శి పోషణ బోయిన హుస్సేన్ టౌన్ కమిటీ సభ్యులు మీసాల వీరబాబు, అన్నపూర్ణ, 3వ శాఖ సభ్యులు దుగ్గి నాగమణి ,కల్పన ,దుగ్గి సాయిబాబా, వేణు, తాటికొండ కిషోర్ ,ఇందిరాల శీను, సురేఖ ,ఇంద్రాల రాము, గురుమూర్తి, గుడెపు వీరబాబు , రాజ్ కుమార్, సీతయ్య, సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు

### బిజెపి రాష్ట్ర నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 18 2024(వాయిస్ టుడే) : ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేరాలన్నారు. ఈ నెల 24 వ తేదీ వరకు బిజెపి సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు అన్నారు. శుక్రవారం బిజెపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం బిజెపి కృషి చేస్తున్నదన్నారు. అనంతరం శ్యామ్ సుందర్ మాట్లాడుతూ హిందూ ధర్మ గొప్పతనము గురించి వివరించారు. ప్రతి ఒక్క హిందువు బిజెపి సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీలో చేరి వికసిత భారత్ ను సాకారం చేయాలన్నారు. అందరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ చేసి సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలనీ అన్నారు. బెల్లంపల్లి పట్టణములో అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన దీపరాణి ని శ్యామ్ సుందర్ రావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అజ్మీరా శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాజు లాల్ యాదవ్, దూది ప్రకాష్, శ్రావణ్, దీపారాని, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల డివిజన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

### జేఏసీ చైర్మన్ డా.పరమేశ్వర్

వాయిస్ టుడే అక్టోబర్ 18( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో వాసవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ సమావేశానికి జేఏసీ వైస్ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తారు లాగా విడదీసి తీవ్ర అన్యాయం చేసిందని, ఈప్రాంత ఓట్లతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డివిజన్ అంశాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అన్యాయం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ మోసాల వల్లే ఎంతో నష్టం జరిగిందన్నారు. చేర్యాల ప్రాంత అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. త్వరలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి తో కలిసి మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం సమర్పస్తామని తెలిపారు. చేర్యాల ప్రాంతం కోసం అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ చైర్మన్ గా రామగళ్ల పరమేశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, ఉడుముల భాస్కర్ రెడ్డి, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, ఆవుశర్ల యాదయ్య, బస్వగళ్ల సిద్దయ్య, గద్దల మహేందర్, గూడా రాజిరెడ్డి, దాసరి శ్రీకాంత్, భూమిగారి రాజేందర్, ఆడెపు నరేందర్, ఓరుగంటి శంకర్, అందె నాని బాబు, ఈరి భూమయ్య, పందిళ్ల నర్సయ్య, మ్యాక మల్లేశం, కరెడ్ల రఘుపతి రెడ్డి, వెంకటాద్రి, పాల లక్ష్మీనారాయణ, మిట్టపల్లి నర్సిరెడ్డి, చెరుకు రమణా రెడ్డి, సనాది భాస్కర్, రాగుల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, గూడ రాజిరెడ్డి, జిల్లా రాజేశం, వంగపల్లి శ్రీనివాస్, జంగిలి యాదగిరి, పోతుగంటి ప్రసాద్,అంబటి అంజయ్య, రామగళ్ల నరేష్, సుందరగిరి భాస్కర్, గూడెపు సుదర్శన్, మల్లిగారి నర్సింహులు, ఎగుర్ల ఎల్లయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, ఎదుల గణేష్,పోలోజు కుమార్, మల్లిగారి సూరయ్య, బండి శ్రీనివాస్ గౌడ్, రామగళ్ల అంజయ్య, సిద్దిరాం భద్రయ్య, ఒగ్గు తిరుపతి, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## చుంచనకోటలో సిపిఎం పోరాటాలు బలపడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

వాయిస్ టుడే అక్టోబర్ 18( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా చుంచనకోట గత ప్రభుత్వ హయాంలో పరిష్కారం కానీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, అంతర్గత రోడ్లు, చుంచనకోట నుండి వీరన్నపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం, మరియు ప్రజల మౌలిక సదుపాయాలు లాంటి అనేక సమస్యలు గ్రామంలో పరిష్కారం కాకుండా ఉన్నాయని వీటి పరిష్కారానికి ఏళ్ల తరబడి ప్రజలు ఎదురుచూస్తున్నారని గ్రామంలో సిపిఎం పార్టీ బలపడి పోరాటాలు నిర్వహించిన నాడే ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో సమస్యలతో కూడిన ప్రజలందరూ పాల్గొనాలని జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున చుంచనకోట గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ బోడిగం నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేడు గ్రామంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని వీటి పరిష్కారానికి గతంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ అనేక పోరాటాలు నిర్వహించినప్పటికీ నేడు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి తాచ్చారం వహిస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలను ఏకం చేసి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని గ్రామంలో సిపిఎం పార్టీ బలోపేతం కావాలని సిపిఎం పార్టీ బలంగా ఏర్పడి సమస్యలతో కూడిన ప్రజలందరినీ సమీకరించి పోరాటాలు నిర్వహించి నప్పుడే సమస్యలు పరిష్కరించబడతాయని సిపిఎం చరిత్ర అంతా పోరాటాల చరిత్ర నేనని, నేడు ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు పరిష్కరం చేయకుండా ప్రజల మూడును సమస్యల వైపు కేంద్రీకరించకుండా మళ్ళిస్తున్నారని దీనిని గమనించి సిపిఎం నిర్వహించే పోరాటాల్లో సమస్యలతో కూడిన ప్రజలందరూ పాల్గొనాలని సిపిఎం కు మద్దతు ఇవ్వాలని సిపిఎం పోరాటాలకు సహకరించాలని ఇందుకు మండల జిల్లా పార్టీలు తోడ్పాటుగా ఉంటాయని పిలుపునివ్వడడం జరిగింది. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా పండుగ యాదగిరి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరగింది. పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా కర్రే బాలరాజును ఈ మహాసభలో ఎన్నుకున్నారు.

## పేద విద్యార్థులకు న్యాయం చేయాలి

### స్కాలర్ షిప్ ప్రభుత్వ భిక్ష కాదు విద్యార్థుల హక్కు

### ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-18( వాయిస్ టుడే) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న ఏడు వేల ఎనిమిది వందల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొని. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు ఏడు వేల ఎనిమిది వందల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వం తో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేయడం జరుగుతుంది. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని ఏబీవీపీ పెద్దపల్లి హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయి తేజ, అజయ్, యస్ ఎఫ్ యస్ జిల్లా కన్వీనర్ ఓమేష్, యస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ రిషి, నగర కార్యదర్శులు అరవింద్, వంశీ నాయకులు సందీప్, గణేష్, విక్రాంత్ దినేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..